Sagar BoreWells

-Pro. Mallavarapu Rameshbabu
Mangalagiri
7981075683, 9652246869

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

HELPLINE
24 / 7
+918632340678

Andhra Pradesh Non Resident Telugu Society
APNRTS
An Entity of the Govt. of AP

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 స్థాపితం:2015 RNI: APTEL/2015/66622

అమరావతి(Amaravati) సంపుటి(Vol):6 సంచిక(Issue):12 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 01-ఆదివారం7, ఫిబ్రవరి 2021

## రాష్ట్రపతి చిత్తూరు జిల్లా పర్యటన ఖరారు




**రాజధాని వార్తలు, అమరావతి**: రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చిత్తూరు జిల్లా పర్యటన ఖరారు అయ్యింది. ఫిబ్రవరి 7న రానున్న రాష్ట్రపతి జిల్లాకు రానున్నారు. వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్‌లో ఫిబ్రవరి 7న మధ్యాహ్నం 12.10 గంటలకు మదనపల్లికి చేరుకోనున్నారు. 12:30 గంటలకు స్థానిక ఆశ్రమం చేరుకొని వివిధ కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొననున్నారు. అనంతరం 3:20కు మదనపల్లి నుంచి బయలుదేరి 3:40 సదుం చేరుకొంటారు. అక్కడ పిపల్ గ్రూప్ స్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం అక్కడినుంచి 4:50 గంటలకు బెంగుళూరుకు బయలుదేరుతారు. కాగా రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను శనివారం(30-01-2021) రోజు జిల్లా అధికారులు పర్యవేక్షించారు.

# రికవరీ రేటు రయ్...రయ్...

- ఈ నెల 25 నాటికి వివిధ రాష్ట్రాల్లో రికవరీ రేటు శాతం
- రాష్ట్రంలో కోవిడ్-19 రికవరీ రేటు దేశంలోనే అత్యధికం
- ప్రస్తుతం 99.04 శాతంతో అగ్రస్థానం
- గత ఏడాది ఏప్రిల్‌లో కేవలం 1.33 శాతమే
- రాష్ట్ర ప్రభుత్వ ముందు జాగ్రత్త చర్యల వల్లే సత్ఫలితాలు
- మెరుగైన చికిత్సతో పాటు పౌష్టికాహారంతో భారీగా కోలుకున్న రోగులు

**రాజధాని వార్తలు,అమరావతి:** కోవిడ్-19 నిర్ధారణ పరీక్షల సామర్థ్యంతో పాటు కరోనా సోకి రికవరీ అయిన వారి శాతంలో దేశంలోనే రాష్ట్రం ముందు వరుసలో నిలిచింది. ఇందుకు ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలే. రాష్ట్రంలో కోవిడ్-19 లక్షణాలున్న వారిని జల్లెడ పట్టే కార్యక్రమాన్ని తొలి నుంచీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోవిడ్-19 నివారణ చర్యల విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని తరచూ సమీక్షిస్తూ తగిన ఆదేశాలు, సూచనలు జారీ చేయడం తెలిసిందే. ఇందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడంతో పాటు క్షేత్ర స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక అమలయ్యేలా చూశారు. దీంతో ప్రతీ నెలా రికవరీ రేటు పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం దేశంలోనే అత్యధిక రికవరీ రేటు రాష్ట్రంలో నమోదైంది. గత ఏడాది ఏప్రిల్ నెలలో రికవరీ రేటు 1.33 శాతం ఉండగా, ఈ ఏడాది జనవరి 25వ తేదీ నాటికి అది 99.04 శాతానికి చేరింది. ఆంధ్రప్రదేశ్ కంటే జనాభాలో, మౌలిక వసతుల్లో బాగా అభివృద్ధి చెందిన పెద్ద రాష్ట్రాలే టెస్టుల సామర్థ్యం, రికవరీలో వెనుకపడగా, ఏపీ దూసుకెళుతోంది. ఈ నెల 25వ తేదీ నాటికి మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తదితర రాష్ట్రాలు ఏపీ కంటే వెనుకబడి ఉన్నాయి.




ఈ నెల 25 నాటికి వివిధ రాష్ట్రాల్లో రికవరీ రేటు శాతం

### పక్కా ప్లానింగ్, సమన్వయం

- రాష్ట్రంలో ప్రభుత్వం గ్రామ, వార్డు వలంటీర్ల ద్వారా పెద్ద ఎత్తున ఇంటింటి సర్వేను నిర్వహించడం ద్వారా కోవిడ్%--%19 నివారణకు ముందస్తు చర్యలను చేపట్టింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచే రాష్ట్రానికి వచ్చే ప్రయాణికులను స్క్రీనింగ్ చేయడం ప్రారంభించడంతో పాటు హెూం క్వారంటైన్‌లో ఉంచింది.
- వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పరిపాలన యంత్రాంగం, పోలీసులు ఈ విషయంలో సమన్వయంతో పని చేశారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులతో పాటు వారి ప్రైమరీ, సెకండరీ కాంటాక్టులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించింది.
- ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులను పెద్ద ఎత్తున కోవిడ్%--%19 చికిత్సలకు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన మందులు, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సమకూర్చడమే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స కోసం పెద్ద ఎత్తున వైద్య సిబ్బందిని రెగ్యులర్, తాత్కాలిక పద్ధతుల్లో నియమించింది.
- కోవిడ్ సోకిన వారికి 30 నిమిషాల్లోనే ఆస్పత్రుల్లో బెడ్ కేటాయించడమే కాకుండా మెరుగైన చికిత్స అందుతోందా.. లేదా అనే దానిపై నిరంతరం పర్యవేక్షణ, రోగుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం వంటి చర్యలు తీసుకుంది. రోగులకు పౌష్టికాహారం అందించింది.
- ఈ కారణాలన్నింటి వల్ల రాష్ట్రంలో రికవరీ రేటు గణనీయంగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యల పట్ల ప్రధాన మంత్రి, నీతి ఆయోగ్ నుంచి ప్రశంసలు లభించాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో కూడా కోవిడ్‌పై రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ప్రశంసించారు.

**గత ఏడాది జూన్ నుంచి జనవరి 25 వరకు పెరిగిన రికవరీ రేటు**


| తేదీ | రికవరీ శాతం |
|---|---|
| 24-06-20 | 45.83 |
| 08-07-20 | 51.04 |
| 22-07-20 | 57.65 |
| 05-08-20 | 57.36 |
| 19-08-20 | 72.29 |
| 02-09-20 | 76.83 |
| 16-09-20 | 84.48 |
| 30-09-20 | 90.90 |
| 14-10-20 | 93.99 |
| 28-10-20 | 95.97 |
| 11-11-20 | 96.74 |
| 25-11-20 | 97.74 |
| 09-12-20 | 98.59 |
| 23-12-20 | 98.76 |
| 31-12-20 | 98.83 |
| 15-01-21 | 98.97 |
| 25-01-21 | 99.04 |

## తక్షణమే ఏపీకి ప్రత్యేక హెూదా...

- తక్షణమే ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించాలి
- హైకోర్టును కర్నూలుకు తరలించాలి
- ఆలయాలపై దాడుల వెనుక టీడీపీ ఉన్నట్లు వెల్లడైంది
- అఖిలపక్ష సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి

**రాజధాని వార్తలు, డెస్క్:** రాష్ట్ర విభజన, కరోనా ప్రభావంతో ఆర్థికంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రత్యేక హెూదా ప్రకటించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ అధ్యక్షతన శనివారం వర్చువల్‌గా ఏర్పాటైన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టును కర్నూలుకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరారు. పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కావాల్సి ఉందని, వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తూనే ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలన్నారు.

- పార్లమెంట్ ఉభయ సభలతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు, కౌన్సిళ్లు, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సవరించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరారు.



- వ్యవసాయ ఉత్పత్తులకు రైతు గిట్టుబాటు ధర పొందే హక్కును చట్టబద్ధం చేయాలని కోరారు.
- ఇటీవల ఏపీలో వరుసగా జరిగిన ఆలయాల్లో విగ్రహాల ధ్వంసం వెనుక టీడీపీ నాయకులున్నట్టుగా సీసీ టీవీ పుటేజీల ఆధారంగా వెల్లడైందన్నారు.
- మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసులను త్వరితగతిన పరిష్కరించేలా ఐపీసీ, సీఆర్‌పీసీలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ తెచ్చిన దిశ చట్టం 21 రోజుల్లో పరిష్కరించే వీలు కల్పించిందన్నారు.
- విశాఖలో జాతీయ ప్రాధాన్యం కలిగిన విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు.

## ఏపీ: ముగిసిన తొలి విడత నామినేషన్లు

**రాజధాని వార్తలు,**అమరావతి: ఏపీలో తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ఆదివారం సాయంత్రంతో ముగిశాయి. రాష్ట్ర వ్యాప్తంగా 168 మండలాలలో గ్రామ పంచాయతీలకు తొలివిడతలో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో 3,249 గ్రామ పంచాయతీలకు, 32,504 వార్డులకి ఎన్నికలు జరగనుండగా సర్పంచ్ పదవులకు 13 వేలకు పైగా నామినేషన్లు.. వార్డు పదవులకి 35 వేలకి పైగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.కాగా 01-02-2021,నుంచి అధికారులు నామినేషన్లు పరిశీలించనున్నారు. ఫిబ్రవరి 4న మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా పేర్కొన్నారు. కాగా ఫిబ్రవరి 9న ఉదయం 6:30 నుంచి మధ్యాహ్నం 3:30 వరకూ తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం 4 నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి అనంతరం ఫలితాలు విడుదల చేయనున్నారు. కాగా తొలి విడతలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న వివరాలు ఒకసారి పరిశీలిద్దాం..

శ్రీకాకుళం జిల్లా - శ్రీకాకుళం, టెక్కలి, పాలకొండ
విశాఖపట్నం జిల్లా - అనకాపల్లి
తూర్పుగోదావరి జిల్లా - కాకినాడ, పెద్దాపురం
పశ్చిమగోదావరి జిల్లా - నర్సాపురం
కృష్ణా జిల్లా - విజయవాడ
గుంటూరు జిల్లా - తెనాలి
ప్రకాశం జిల్లా - ఒంగోలు
నెల్లూరు జిల్లా - కావలి
కర్నూలు జిల్లా - నంద్యాల, కర్నూలు
అనంతపురం జిల్లా - కదిరి
కడప జిల్లా - జమ్మలమడుగు, కడప, రాజంపేట
చిత్తూరు జిల్లా - చిత్తూరు

## కలెక్టర్ విరాళం-ఐక్యత భావం

- రామమందిరం నిర్మాణానికి కృష్ణా కలెక్టర్ విరాళం రూ.25వేలు
- శ్రీరామచంద్రుడు అందరికీ ఆదర్శనీయుడు
- కలెక్టర్ ఏయండి ఇంతియాజ్



**రాజధాని వార్తలు,విజయవాడ:** రామ జన్మభూమి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.25 వేలు విరాళంగా ఇచ్చి కృష్ణా జిల్లా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్ మత సామరస్యాన్ని చాటారు. రాష్ట్రీయ స్వయం సేవక్‌దళ్ (ఆర్‌ఎస్ఎస్) రాష్ట్ర చీఫ్ భరత్ జీ, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, జిల్లా ఆర్‌ఎస్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు రామ జన్మభూమి ఆలయ నిర్మాణానికి రాష్ట్రంలో పలు ప్రజా ప్రతినిధులను, అధికారులను కలుస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం(23/01) స్థానిక క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రామజన్మభూమి ఆలయ నిర్మాణానికి దేశంలోని ప్రతి వ్యక్తి భాగస్వామ్యం ఉండాలని విరాళాల సేకరణ జరుగుతోందన్నారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చేందుకు దేశంలోని ప్రముఖులేందరో ముందుకు వస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి విరాళాల సేకరణకు మంచి స్పందన ఉందన్నారు. దాదాపు 450 ఏళ్ళ సుదీర్ఘ పోరాటం అనంతరం ఆలయ నిర్మాణం జరుగుతోందన్నారు. పార్టీలు, కులాలు, మతాలకతీతంగా విరాళాల సేకరణల్లో ఎందరో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుతున్నారన్నారు. రాముడు కొందరివాడు కాదని అందరి వాడని ఆయన చెప్పారు. కొడుకుగా, భర్తగా, అన్నగా, రాజుగా శ్రీ రామరాజ్యం స్థాపించిన ఆయన ప్రజల మన్ననలు పొందారన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.యండి.ఇంతియాజ్ ఇచ్చిన రూ.25 వేలు విరాళం పరమత ప్రోత్సాహనికి నిదర్శనం అన్నారు. ఆయన ఇచ్చిన విరాళం దేశంలో మత సామరస్యాన్ని, ఐక్యత భావాన్ని చాటుతోందని మాజీ మంత్రి శ్రీనివాస్ చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.యండి.ఇంతియాజ్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుడు అందరికి ఆదర్శనీయులన్నారు. రామరాజ్య పాలనతో ప్రజల బాగోగులుతో పాటు సంక్షేమాన్ని కూడా చూశాడన్నారు. ఉడత భక్తిగా తన వంతు విరాళాని ఈ చిన్న మొత్తాన్ని అందిస్తున్నాని ఆయన తెలిపారు.
































స్థానిక మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో టీమ్ ట్రస్ట్ - రహేబర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూలు టీచర్లకు ప్రొవిజన్స్ డిస్ట్రిబ్యూషన్ మరియు కోవిడ్ వ్యాధి మహమ్మారి ఆపత్కాల సమయంలో అనేక సేవలందించిన డాక్టర్లకు సన్మాన కార్యక్రమం కృష్ణా జిల్లా కలెక్టర్ ఏయండి. ఇంతియాజ్ ద్వారా జరిగింది.

# రాజధాని వార్తలు
కలం

## ఎన్నికైన ప్రభుత్వానికి సహకరిస్తున్నారా !?

ప్రతి ఐదు సంవత్సరాలకి ఎన్నుకున్న ప్రభుత్వాలు అధికారంలోకి వస్తాయి. నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వానికి ప్రజలు అన్ని విధాలా సహకరించాలని ప్రభుత్వం భావిస్తుంది. ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడానికి వారధిగా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు సహకరిస్తారని, ప్రతిపక్షంలో ఉన్న నేతలు సైతం ప్రభుత్వానికి సహకరిస్తారని పాలకపక్షం ఆశిస్తుంది. అలా జరిగినప్పుడే పాలకపక్షం చేపట్టే ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేయడానికి సులువుగా ఉంటుంది. ద్వారా మాత్రమే కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గాని సమయం వృధా కాకుండా పనిచేసే వెసులుబాటు కలుగుతుంది.

గత 20 నెలలుగా ఆంధ్రరాష్ట్రంలో పరిస్థితి చూసినట్లయితే ఒకింత విస్మయం కలుగు గక మానదు. ఎందుకంటే అనేక సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రతిపక్షం కోర్టులో కేసులు వేయడం భావ్యం కాదు. అలాగే సామాన్య ప్రజలు సైతం రాజకీయ ఒత్తిడితో ప్రజా ప్రయోజన కేసులు వేయడం సరైన పద్ధతి కాదు. అలాగే లేని సమస్యలను సృష్టించి కేసులు వేసి అమూల్యమైన సమయాన్ని వృధా చేయటం మంచిది కాదు. ఇంకా నూతన ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణం నుంచే ప్రభుత్వానికి ఏ విధంగానైనా అడ్డంకులు కల్పించాలని అధికారగణం, ఉద్యోగులు, ప్రతిపక్ష నేతలు ప్రయత్నాలు చేయటం నైతికంగా కరెక్ట్ కాదు. అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, ప్రాజెక్టులు అమలు జరగవలసిందే. వీటి అమలులో అడ్డంకులు సృష్టించే వారు ప్రజాస్వామ్య స్ఫూర్తి కే విరుద్ధం. సహకారాత్మకంగా విమర్శలు చేయవచ్చు. ప్రభుత్వాన్ని ప్రశ్నించవచ్చు. అలాకాకుండా ప్రతిసారి కోర్టులో కేసులు వేస్తే ప్రజలకు సకాలంలో అందవలసిన ఫలాలు దూరం కావొచ్చు. నష్టం జరుగవచ్చు.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వానికి సహకరిస్తేనే ప్రజలకు సేవ చేయటంలో భాగస్వాములవుతారు. కేసులు, సొంత ప్రయోజనాలను ప్రక్కనపెట్టి ప్రజలకు మరిన్ని సేవలు ఎలా చేయాలో ప్రతి పక్ష నేతలు ఆలోచించాలి. ప్రభుత్వానికి సహకరించాలి. అలాగే ప్రభుత్వం కూడా ప్రతి పథకం అమలుకు ముందు నిష్ణాతులైన న్యాయవాదులను సంప్రదించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందేమో !? కారణాలు ఏమైనా ప్రతిదీ కోర్టు ముందుంచటంతో సమయం ఎంతో వృధా అవుతోంది. ప్రభుత్వం ఆలోచించాలి !? ప్రజా శ్రేయస్సు తప్ప పాలకులకు గాని ప్రతిపక్షాలకు వేరే వ్యాపకం ఉంటె ప్రజలు ఓటుతో తిరస్కరిస్తారు.



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com

rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

Regd.Office
6-45/1, Rayapudi,
AMRDA region,
Thullur (M), Guntur
Dt. AP-522237

## ప్రతి ఒక్కరూ అనుసరించాలి...




♦ మహాత్మా గాంధీ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి
- డాక్టర్.కొంగల.రామరావు

**రాజధాని వార్తలు, మంగళగిరి:** సెంటర్ ఫర్ సుస్టైనబల్ డెవలప్మెంట్ ఇంషియేటివేస్ (సి.ఎస్.డి. ఐ).ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరి మండలం బెతపూడి గ్రామంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా C.S.D.I రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్. కొంగల. రామారావు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసామార్గంలో పోరాడి భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడంలో మహాత్మాగాంధీ ప్రముఖపాత్ర పోషించారని అన్నారు.

మహాత్మా గాంధీ తన జీవిత కాలంలో అనేక అంశాలపై పోరాటం చేసారని, సకల మానవాళి శ్రేయసే గాంధీ విధానమని అన్నారు. గాంధీజీ జీవితం నేటి యువతకు ఆదర్శనీయం అని అన్నారు. ఈ సందర్భంగా బెతపూడి గ్రామ మహిళా సంరక్షణాధికారిని తొండమల్లు. లక్ష్మి మాట్లాడుతూ మహాత్మాగాంధీ అహింస విధానాన్నీ పాటించారని ఈ విధానం నేటి పౌరులు కూడా పాటించాలని దీని ద్వారా సమాజం,తద్వారా కుటుంబాలలో శాంతి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ వాలంటీర్ బేతపూడి పురుషోత్తం, అంగనవాడి కార్యకర్త బేతపూడి తెరేజమ్మ , మేరీ,సి.యెస్.డి. ఐ. ఫీల్డ్ కోఆర్డినేటర్ వేమూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి రేషన్ డోర్ డెలివరీ



♦ పట్టణంలో డోర్ దెలివరికి పూర్తయిన ఏర్పాట్లు

**రాజధాని వార్తలు, మంగళగిరి:** వై సి పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేస్తూ,ప్రజలకు సేవలందిస్తోంది. ఇందులో భాగంగా కార్డు దారులు రేషన్ డిపోకు వెళ్లే శ్రమకు విముక్తి కలిగిస్తూ, ఇంటింటికీ రేషన్ సరుఖుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు.ఫిబ్రవరి 1 నుండి నేరుగా కార్డు దారుల ఇళ్లకే సరుఖులను చేరవేయనున్నారు.వాస్తవానికి జనవరి 1 నుండే కార్యక్రమాన్ని అమలు చేయాలని భావించినా పలు కారణాల దృశ్యా సాధ్య పడలేదు.

మంగళగిరి .పట్టణంలోని 32 వార్డుల్లో సుమారు 26 వేల మంది రైస్ కార్డు దారులు వున్నారు.వీరందరికీ రేషన్ సరుఖుల డోర్ డెలివరీ కి సంబంధించి శనివారం లబ్ది దారులు,వాలంటీర్లు,విఆర్వో లతో సికే కన్వేషన్ లో అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.మంగళగిరి పట్టణంలో మొత్తం 16 వాహనాల ద్వారా సరుఖులను డోర్ డెలివరీ చేయనున్నారని మున్సిపల్ కమీషనర్ హేమమాలిని తెలిపారు.ఫిబ్రవరి 1 వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు 19 వ సచివాలయ పరిధిలో రేషన్ డోర్ డెలివరీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిస్తారని చెప్పారు.

ఈ సమావేశంలో తహసీల్దార్ రామ్ ప్రసాద్,,సి ఎస్ డి టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

For Ad. 9440662699

# జలవనరుల శాఖకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిశానిర్దేశం

- ♦ సాగునీటి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి - జలవనరుల శాఖ అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిశానిర్దేశం
- ♦ ప్రణాళిక మేరకు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలి
- ♦ కాఫర్ డ్యామ్‌వల్ల ఎవరూ ముంపుబారిన పడకుండా పునరావాసం కల్పించాలి
- ♦ ఏప్రిల్ నాటికి నెల్లూరు, సంగం బ్యారేజీలను సిద్ధంచేస్తామన్న అధికారులు
- ♦ ఆగస్టు నాటికి వెలిగొండ రెండో టన్నెల్ పూర్తి..
- ♦ అక్టోబర్‌లోగా నల్లమల సాగర్ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలన్న సీఎం
- ♦ రెండో దశ ప్రాధాన్యత ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పూర్తికి కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశం



**రాజధాని వార్తలు, డెస్క్:** సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో సకాలంలో పూర్తిచేయడం ద్వారా వాటి ఫలాలను రైతులకు అందించాలని జలవనరుల శాఖ అధికారులకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ప్రాధాన్యత ప్రాజెక్టుల్లో తొలివిడత కింద చేపట్టిన పోలవరం, వెలిగొండ, నెల్లూరు, సంగం బ్యారేజీలు, అవుకు సొరంగం (టన్నెల్), వంశధార ప్రాజెక్టు స్టేజ్-2 రెండో దశ, వంశధార నాగావళి అనుసంధానం పనులను గడువులోగా పూర్తిచేయాల్సిందేనని ఆయన స్పష్టంచేశారు. గోదావరికి వరద వచ్చేలోగా పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే, స్పిల్ ఛానల్.. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తిచేయాలని.. గతానుభవాలను దృష్టిలో ఉంచుకుని కాఫర్ డ్యామ్‌వల్ల నిర్వాసితులు ఎవరూ ముంపు బారిన పడకుండా వారికి పునరావాసం కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు డిజైన్‌ల అనుమతుల కోసం ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించాలని సూచించారు. రెండో విడత ప్రాధాన్యత కింద చేపట్టాల్సిన ప్రాజెక్టులు, ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై జలవనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఆ శాఖ కార్యదర్శి జె.శ్యామలరావు, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి తదితరులతో సీఎం వైఎస్ జగన్ సుదీర్ఘంగా సమీక్షించారు.

తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షిస్తున్న సీఎం జగన్

### గడువులోగా పోలవరం పూర్తిచేయాల్సిందే..

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే పోలవరం ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుందని.. అందువల్ల దీనిని నిర్దేశించుకున్న గడవులోగా ప్రాజెక్టును పూర్తిచేయాల్సిందేనని సీఎం వైఎస్ జగన్ అధికారులకు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ.. ఫిబ్రవరి 10 నాటికి స్పిల్ వే బ్రిడ్జి పూర్తిచేస్తామని.. స్పిల్ ఛానల్‌లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఏప్రిల్ నాటికి స్పిల్ వేకు 48 రేడియల్ గేట్లను అమర్చుతామని.. అప్రోచ్ ఛానల్‌ను మే నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. అలాగే, ఎగువ కాఫర్ డ్యాంలో రీచ్%--%1ను మార్చి నెలాఖరుకు, రీచ్%--%2ను ఏప్రిల్ నెలాఖరుకు, రీచ్%--%3ను మే నెలాఖరుకు, రీచ్%--%4ను మార్చికల్లా పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా కాఫర్ డ్యాం పనులు పూర్తవుతాయని.. స్పిల్ వే మీదుగా గోదావరి వరదను మళ్లించి.. కాఫర్ డ్యామ్‌ల మధ్యన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్)ను నిర్విఘ్నంగా చేపట్టడం ద్వారా గడవులోగా ప్రాజెక్టును పూర్తిచేస్తామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు.

### ప్రత్యేకాధికారిని నియమించండి

కాగా, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డిజైన్ల అనుమతులు ఆలస్యం కాకుండా చూసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. డిజైన్‌ల అనుమతుల కోసం ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించాలని సూచించారు. రేడియల్ గేట్లకు అమర్చే హైడ్రాలిక్ సిలిండర్లలో మిగిలిన వాటిని జర్మనీ నుంచి దిగుమతి చేసుకోవడంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కాఫర్ డ్యాం కారణంగా నిర్వాసితులు ఎవరూ ముంపు బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని.. గోదావరికి వరద వచ్చేలోగా ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం సహాయ, పునరావాస కార్యక్రమాలను పూర్తిచేయాలని వైఎస్ జగన్ ఆదేశించారు.

### శరవేగంగా పెన్నాపై జంట బ్యారేజీలు

పెన్నా నదిపై నిర్మిస్తున్న నెల్లూరు, సంగం బ్యారేజీల పనులను కూడా గడువులోగా పూర్తిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నెల్లూరు బ్యారేజీలో సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మార్చి 31లోగా గేట్లను బిగించే పనులు పూర్తవుతాయని.. ఏప్రిల్‌లో బ్యారేజీ ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే, సంగం బ్యారేజీలో రెండు వారాల్లో గేట్లను బిగించే పనులను ప్రారంభిస్తామని.. మార్చి ఆఖరుకు పూర్తిచేసి దీనిని కూడా ఏప్రిల్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధంచేస్తామని అధికారులు వివరించారు.

### వేగంగా అవుకు టన్నెల్ పనులు..

గాలేరు-నగరి సుజల స్రవంతిలో ఇప్పటికే రెండు టన్నెల్స్ నుంచి దాదాపు 14వేల క్యూసెక్కుల వరకూ నీటిని సరఫరా చేయగలుగుతున్నామని ముఖ్యమంత్రికి అధికారులు చెప్పారు. వర్షాలు, లూజ్ సాయిల్‌వల్ల అవుకు రెండో టన్నెల్‌లో 134 మీటర్ల తవ్వకం పనులు సంక్లిష్టంగా మారాయని.. సొరంగంలో విరిగిపడ్డ మట్టిని తొలగించే పనులు, పటిష్టం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేశామని అధికారులు వివరించారు. జూలై నాటికి రెండో టన్నెల్ పనులు పూర్తిచేస్తామని.. ప్రస్తుత డిజైన్ మేరకు 20 వేల క్యూసెక్కులను సరఫరా చేస్తామని చెప్పారు.

### సకాలంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి..

ఇక వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్-1 తవ్వకం పనులపై అధికారులు మాట్లాడుతూ.. అవి పూర్తయ్యాయని.. లైనింగ్ పనులు చేస్తున్నామని సీఎంకు వివరించారు. టన్నెల్-1 హెడ్ రెగ్యులేటర్ పనులూ పూర్తిచేశామన్నారు. టన్నెల్-2 హెడ్ రెగ్యులేటర్ పనులను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించి.. మూడున్నర నెలల్లో పూర్తిచేస్తామన్నారు. వీటిని ఆగస్టుకల్లా పూర్తిచేసేందుకు ప్రయస్తున్నామని చెప్పారు. ఈ రెండు టన్నెళ్ల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన నల్లమల సాగర్‌కు నీటిని విడుదల చేస్తామన్నారు. నల్లమలసాగర్ నిర్వాసితులకు అక్టోబర్ నాటికి పునరావాసం కల్పించే పనులను పూర్తిచేయాలని అధికారులకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ఆయకట్టుకు నీళ్లందించే కాలువల తవ్వకం పనులను వేగంగా పూర్తిచేయాలన్నారు.

### వేగంగా ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు..

ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టుల అంశం చర్చకు రాగా.. వంశధార ప్రాజెక్టు స్టేజ్-2 రెండో దశలోని మూడు ప్యాకేజీల్లో మిగిలిన పనులను జూలై నాటికి పూర్తిచేసి.. ప్రారంభోత్సవానికి సిద్ధంచేస్తామని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. వంశధార-నాగావళి అనుసంధానం పనులను జూన్‌కల్లా పూర్తిచేస్తామన్నారు.

అలాగే, తోటపల్లి బ్యారేజీలో మిగిలిపోయిన పనులపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ బ్యారేజీలో మిగిలిన పనులను 2022, జూన్ నాటికి పూర్తిచేస్తామని అధికారులు వివరించారు. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ కింద 15 వేల ఎకరాలకు 2022, జూన్ నాటికి నీళ్లందించేలా పనులను పూర్తిచేస్తామని చెప్పారు. తారాకరామ తీర్థసాగరం పనుల్లో న్యాయపరమైన వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకుని.. డిసెంబర్, 2022 నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని వారు వివరించారు. మహేంద్రతనయ ప్రాజెక్టును జూన్, 2022 నాటికి పూర్తిచేసే దిశగా పనులను వేగవంతం చేశామన్నారు.

ఇదిలా ఉంటే.. రెండో దశ ప్రాధాన్యత కింద చేపట్టే ప్రాజెక్టులను గడువులోగా పూర్తిచేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేయాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. వాటితోపాటు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి ప్రాజెక్టులను పూర్తిచేయడానికి కూడా కార్యాచరణను రూపొందించాలని సూచించారు.

### ఐదు ఎస్పీవీలపై ప్రత్యేక దృష్టి

మరోవైపు.. రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు, పల్నాడు ప్రాంత కరువు నివారణ ప్రాజెక్టులు, కృష్ణా%--%కొల్లేరు సెలైనటీ మిటిగేషన్ ప్రాజెక్టులు, ఏపీ స్టేట్ వాటర్ సెక్యూరిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర నీటిపారుదల ప్రాజెక్టుల పనులు చేపట్టడానికి సంబంధించి ఏర్పాటుచేసిన ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్)లపై ఇప్పటివరకూ తీసుకున్న చర్యలపైనా సీఎం జగన్ సమీక్షించారు. వీటికి నిధుల సమీకరణపై ఇప్పటివరకూ తీసుకున్న చర్యలను అధికారులు ఆయనకు వివరించారు. రాయలసీమ, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టులకు రుణం ఇచ్చేందుకు వివిధ ఆర్థిక సంస్థలు సూత్రప్రాయంగా అంగీకరించాయని చెప్పారు. మిగిలిన ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై దృష్టి పెట్టామన్నారు. వరికిపూడిశెల ఎత్తిపోతల పనులు వేగంగా చేస్తున్నామని అధికారులు వివరించారు.

## న్యాయవాదులకు హెల్త్ లికార్డులు పంపిణీ

**రాజధాని వార్తలు, మంగళగిరి:**ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ మంగళగిరి కోర్టులలో 88 మంది న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు చేసినట్లు మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాల మురళి కృష్ణ ,జొన్నాదుల లెనిన్ బాబు తెలిపారు .స్థానిక బార్ అసోసియేషన్ హాలు నందు న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ హెల్త్ కార్డులు కలిగిన న్యాయవాదులు ప్రభుత్వం సూచించిన 300 ఆస్పత్రులలో 2 లక్షల రూ. వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చు అన్నారు. న్యాయవాదులకు బార్ కౌన్సిల్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గుజ్జర్ల పూడి జాన్ బాబు ,కుర గంటి రమేష్ ,తోట నరసింహారావు స్వరూపరాని ,కూరపాటి అంబేత్కర్, మధు, బుల్లా పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ నుంచి కింజరపు అప్పన్న పోటీ

శ్రీకాకుళం : టీడీపీ ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు మరోసారి బెదిరింపులకు దిగారు. పంచాయతీ ఎన్నికల్లో ఆయన స్వగ్రామం నిమ్మాడ నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా కింజరపు అప్పన్నను బరిలో నిలపడాన్ని ఆయన ఏమాత్రం జీర్ణించుకోలేపోతున్నారు. ఈ క్రమంలోనే నిమ్మాడ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ నుంచి నామినేషన్ వేసేందుకు సిద్ధమైన అప్పన్నపై అచ్చెన్నాయుడు బెదిరింపులకు దిగారు. తన సోదరుడి కుమారుడైన అప్పన్నను నామినేషన్ వేయొద్దని.. ఫోన్ చేసి ఆపే ప్రయత్నం చేశారు. అప్పటికీ అప్పన్న ఆయన మాట వినకపోవడంతో అచ్చెన్న అనుచరులు ఏకంగా అప్పన్న నివాసానికి చేరుకుని నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు.

నిమ్మాడలో తనను ఇప్పటి వరకు పట్టించుకోలేదని, టీడీపీ ప్రభుత్వం తప్పిదాల కారణంగానే తన భార్య ఉద్యోగం కోల్పోవాల్సి వచ్చిందని అప్పన్న అవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నుంచి సర్పంచ్‌గా నిమినేషన్ వేసి తీరుతానని స్పష్టం చేశారు. అయితే మరోసారి అప్పన్నకు ఫోన్ చేసిన అచ్చెన్న.. తన మాట వినాలని సముదాయించే ప్రయత్నం చేశారు. గతంలో అయిపోయింది ఏదో అయిపోయిందని ఇక నుంచి పార్టీలో గౌరవిస్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అప్పటికీ అప్పన్న మాట వినకపోవడంతో కోపంతో ఊగిపోయిన అచ్చెన్నాయుడు బెదిరింపులకు దిగారు. సర్పంచ్ పదవేమన్నా రాష్ట్రపతి పదవా అంటూ ఎద్దేవా చేశారు.

### నిమ్మాడలో ఉద్రిక్తత..

అప్పన్నను నామినేషన్ వేయకుండా అడ్డుకునేందుకు టీడీపీ కార్యకర్తలు, అచ్చెన్నాయుడి అనుచరులు అడ్డుకున్నారు. పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు ఆదివారం నాడు నామినేషన్ కేంద్రానికి వచ్చారు. వీరిలో అచ్చెన్నాయుడు అన్న హరిప్రసాద్ కూడా ఉన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన సర్పంచ్ అభ్యర్థి అప్పన్నను బలవంతంగా బయటకు గెంటేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు, అప్పన్నపై దాడికి దిగారు. దీంతో నిమ్మాడలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

Reachout to One Lakh users by placing Ad. in Rajadhani Vartalu Call us : 9440662699

# బిట్‌కాయిన్ బ్యాన్?

- ◆ బిట్‌కాయిన్ బ్యాన్? సొంత క్రిప్టో కరెన్సీ
- ◆ ఈ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు
- ◆ క్రిప్టో కరెన్సీ రద్దుకు కేంద్రం కసరత్తు
- ◆ సాధ్యం కాదంటున్ననిపుణులు



న్యూఢిల్లీ: దేశంలో బిట్‌కాయన్‌పై నిషేధం విధించే దిశగా కేంద్రం యోచిస్తోంది. తాజా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో అన్ని ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను నిషేధించే బిల్లును కేంద్రం సిద్ధం చేసింది. తద్వారా బిట్ కాయిన్, ఈథర్, రిపెల్ లాంటి ప్రైవేటు డిజిటల్ కరెన్సీలపై వేటు వేయనుంది. అంతేకాదు సొంత క్రిప్టో కరెన్సీని లాంచ్ చేయాలని కూడా ప్లాన్ చేస్తోంది.

ప్రైవేట్ డిజిటల్ కరెన్సీ, వర్చువల్ కరెన్సీలకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఈ కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నాయి. అలాగే రూపాయి డిజిటల్ వెర్షన్‌ను జారీ చేయాలా వద్దా అనే విషయాన్ని పరిశీలిస్తున్నామని జనవరి 25 న జారీ చేసిన బుక్‌లెట్‌లో ఆర్‌బీఐ తెలిపింది. ప్రైవేట్ డిజిటల్ కరెన్సీలు ప్రజాదరణ పొందుతున్నప్పటికీ, నష్టాల భయాలను కూడా హైలైట్ చేసింది. అలాదే దీనిపై అనేక అనుమానాలున్నాయని కూడా వ్యాఖ్యానించింది. ప్రతిపాదిత బిల్లు క్రిప్టోకరెన్సీ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ అఫీషియల్ డిజిటల్ కరెన్సీ బిల్ 2021 ప్రకారం ఇండియాలో బిట్‌కాయిన్, ఇథెర్, రిపుల్ సహా ఇతర ప్రైవేటు డిజిటల్ కరెన్సీల రద్దుకు రంగం సిద్ధమవుతోంది. నిజానికి కేంద్రం 2019లోనే దేశంలో క్రిప్టోకరెన్సీనిబ్యాన్ చేసే బిల్లు తయారు చేసింది గానీ పార్లమెంటులో పెట్టలేదు. అలాగే 2018 లో క్రిప్టోకరెన్సీపై ఆర్‌బీఐ విధించిన బ్యాన్‌ను సుప్రీంకోర్టు 2020 మార్చిలో రద్దు చేసింది.

### సాధ్యం కాదంటున్న నిపుణులు

క్రిప్టో పరిశ్రమ నిపుణులు ఈ వార్తలపై స్పందిస్తూ క్రిప్టోకరెన్సీలు 'పబ్లిక్' కనుక ఇవి నిషేధం పరిధిలోకి రాదని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వంతో చర్చించి, తమ వాదనలు వినిపిస్తామంటు న్నారు. ప్రపంచవ్యాప్తంగా, బిట్‌కాయిన్, ఎథెరియం వంటి క్రిప్టోకరెన్సీలను పబ్లిక్ క్రిప్టోకరెన్సీలుగా పరిగణిస్తారు, ఎవరైనా లావాదేవీలను జరుపుకోవ్చని చెబుతు?న్నారు. భారతదేశంలో 7 మిలియన్లకు పైగా క్రిప్టో హోల్డర్లు ఉన్నారు. 100కోట్ల బిలియన్ డార్లకుపైగా క్రిప్టో ఆస్తులు భారతీయుల సొంతం. ప్రభుత్వం ఈ సంపద మొత్తాన్ని రాత్రికి రాత్రి నిషేధిస్తుందని తాను భావించడం లేదని క్రిప్టోకరెన్సీ మార్పిడి ఎక్స్ఛేంజ్ వజీర్‌ఎక్స్ సీఈఓ నిశ్చల్ శెట్టి అన్నారు. ఆర్‌బీఐ అధికారిక సమాచారంలో, బిట్‌కాయిన్ ప్రైవేట్‌గా, మిగిలిన వాటిని పబ్లిక్ బ్లాక్‌చైన్‌లుగా వర్గీకరించారని, ఇది తప్పని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వర్గీకరణపై స్పష్టమైన సమాచారం లేదని కాయిన్‌డీసీఎక్స్ సీఈఓ సుమిత్ గుప్తా ట్వీట్ చేశారు.

కాగా ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్ సెషన్‌లో ప్రభుత్వం 20 బిల్లుల జాబితాను సిద్ధం చేసింది. సీసీఐ సవరణ బిల్లు, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (సవరణ) బిల్లు, నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ బిల్లు, క్రిప్టోకరెన్సీ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ అఫీషియల్ డిజిటల్ కరెన్సీ బిల్లు 2021, మైనింగ్ మరియు ఖనిజాలు (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, విద్యుత్ (సవరణ) బిల్లు మొదలైనవి ఇందులో ఉన్నాయి.

Reachout to One Lakh users by placing Ad. in Rajadhani Vartalu
Call us: 94406 62699




### ఇంటింటికీ రేషన్ డెలివరీకి హైకోర్ట్ గ్రీన్ సిగ్నల్..

అమరావతి : రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే 'ఇంటింటికీ రేషన్ పథకం'పై ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పథకానికి సంబంధించి ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టులో ప్రభుత్వం హౌస్ మోషన్ పిటిషన్ వేసింది. కొద్దిసేపటి క్రితం పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. రాజకీయ పార్టీలు, నేతల జోక్యం లేకుండా పథకం నిర్వహించాలని ఆదేశిస్తూ... దీనికి సంబంధించిన ప్రణాళిక తయారు చేసుకుని రెండు రోజుల్లో ఎస్ఈసీని కలవాలని స్పష్టం చేసింది. ఐదు రోజుల్లో ఈ అంశంపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం సూచించింది. రాజకీయ పార్టీల రంగులు ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రజా సంక్షేమ పథకాలు సొంత డబ్బులతో ఎవరూ చేయరని...ట్యాక్స్ పేయర్స్ డబ్బుతో పథకాలు నిర్వహిస్తారనేది గుర్తుంచుకోవాలని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పేద ప్రజల కోసం పథకం కాబట్టి ఎస్ఈసీ కూడా సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది

## చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

అమరావతి : స్థానిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు గెలిస్తే ఊళ్లన్నీ వల్లకాడుగా మారుతాయని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నాడు ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలి..? అనే దానిపై టీడీపీ నాయకులతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో 175 నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడం పౌరులుగా మనందరి బాధ్యత అని బాబు సూచించారు. ఎటువంటి పరిస్థితులైనా సరే ఎదుర్కోడానికి సిద్దంగా ఉండాలన్నారు. ఈ ఎన్నికల్లో తాడోపేడో తేల్చుకోడానికి సిద్దంగా ఉండాలని.. బైండోవర్ కేసులు, అపహరణలతో అభ్యర్థులను భయపెట్టాలని చూస్తే ధైర్యం ఎదుర్కొని ముందుకెళ్లాలని తెలుగు తమ్ముళ్లకు వెల్లడించారు.

### మీ ఊరి బాగు.. మీ చేతుల్లోనే..!

'వాలంటీర్ల ద్వారా ప్రలోభపెట్టాలని చూసే కుట్రలను తిప్పికొట్టాలి. వాటిపై ఎక్కడికక్కడ ప్రతిచోటా ఫిర్యాదులు చేయాలి. పంచాయితీ ఎన్నికలను ప్రతిఒక్కరూ సీరియస్‌గా తీసుకోవాలి. వైసీపీ గుండాల చేతుల్లోకి మన గ్రామాలు వెళ్తే ప్రతి పల్లెకు కన్నీరే. మీ ఊరి బాగు మీ చేతుల్లోనే.. గ్రామాల్లో ప్రశాంతతను కాపాడాలి. వైసీపీ వాళ్లు ఈ ఎన్నికల్లో కూడా గెలిస్తే ఊళ్లన్నీ వల్లకాడు చేస్తారు. సమర్థులైన వాళ్లే సర్పంచులుగా ఎన్నికయ్యేలా చూడాలి. టీడీపీ ద్వారానే నిజమైన గ్రామస్వరాజ్యం. గ్రామాభివృద్దికి తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకుంది. అందులో భాగంగానే జన్మభూమి-మావూరు, స్మార్ట్ విలేజి-స్మార్ట్ వార్డు, గ్రామదర్శని, పచ్చదనం-పరిశుభ్రత, క్లీన్ అండ్ గ్రీన్ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టాం. వైసీపీ వచ్చాక వాటన్నింటిని రద్దు చేసింది. టీడీపీ పాలనలో పచ్చదనంతో కళకళలాడిన పల్లెలను కళావిహీనంగా చేసింది. కక్షా కార్పణ్యాలకు వేదికలుగా గ్రామాలను వైసీపీ మార్చింది. హింస, విధ్వంసాలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలపై దమనకాండకు పాల్పడుతోంది. చివరికి దేవాలయాలపై కూడా దాడులకు తెగబడ్డారు. వీటన్నింటికీ గుణపాఠం చెప్పే అవకాశం ఈ ఎన్నికల రూపంలో వచ్చింది. నాయకత్వ సామర్థ్యానికి పరీక్ష గ్రామ పంచాయితీ ఎన్నికలు' అని తెలుగు తమ్ముళ్లకు బాబు సూచించారు.

### అత్యున్నత గౌరవం సర్పంచ్‌కే!

'భవిష్యత్తులో నాయకులుగా ఎదిగే వేదికలు గ్రామ పంచాయితీలే. సర్పంచ్‌గా ఎన్నికై, ఆ తరువాత అంచెలంచెలుగా అసెంబ్లీకి, పార్లమెంటు స్థాయికి ఎదిగిన నాయకులను అనేకమందిని చూశాం. గ్రామంలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పనుల పర్యవేక్షణ బాధ్యత గ్రామసభ, సర్పంచ్‌లదే. ప్రధాని, ముఖ్యమంత్రి పాల్గొనే సభల్లో కూడా పెద్దపీట సర్పంచ్‌లకే. గ్రామంలో అత్యున్నత గౌరవం సర్పంచ్‌కే. ఎంతో కీలకమైన సర్పంచ్ పదవిని వైసీపీ రౌడీల పరం చేస్తే అధోగతే. ఇలాంటి పరిస్థితులు రాకుండా నేతలందరూ చూసుకోవాలి' అని తెలుగు తమ్ముళ్లకు కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు వివరించారు.

## మంత్రులు గ్రామాల్లో పర్యటిస్తే ఎన్నికల టూరే !

- ◆ ఉద్యోగులు, ప్రభుత్వ సలహాదారులు కోడ్ పాటించాలి
- ◆ ప్రవీణ్‌ప్రకాశ్‌ను బదిలీ చేయాల్సిందే
- ◆ సీఎస్‌కు నిమ్మగడ్డ లేఖలు

అమరావతి, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గ్రామాల్లో మంత్రులు పర్యటన చేపడితే దానిని ఎన్నికల టూర్‌గా పరిగణించాలని సీఎస్ ఆదిత్యనాథ్ దాస్‌కు ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ లేఖ రాశారు. మంత్రుల భద్రతా సిబ్బంది తప్ప, మిగిలిన ఉద్యోగులెవరూ వెంట ఉండరాదన్నారు. వారితో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీల పర్యటనలన్నీ ఎన్నికల పర్యటనగానే పరిగణించాలన్నారు. ప్రభుత్వ భవనాల్లో ప్రెస్‌మీట్లు పెట్టడం కూడా నియమావళి ఉల్లంఘనే అవుతుందని పేర్కొన్నారు. కాగా, జీఏడీ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్‌ను తొలగించకపోవడంపై ఎస్ఈసీ అసంతృప్తి వ్యక్తం చేస్తూ సీఎసకు మరో లేఖ రాశారు. ఆదేశాలు అమలు చేయకపోతే కోర్టు ధిక్కరణ అవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు కుల, నో డ్యూస్ సర్టిఫికెట్లు సకాలంలో అందేలా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## మేనిఫెస్టోపై వివరణ ఇవ్వండి టీడీపీకి ఎస్ఈసీ నోటీసులు

పంచాయతీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో ప్రకటించడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని, టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో ముద్రణ, పంపిణీని నిలిపేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్పందించింది. ఫిబ్రవరి 2లోపు దానిపై వివరణ ఇవ్వాలని, లేకపోతే వైసీపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఈసీ తుది నిర్ణయం తీసుకుంటుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజుకు ఇచ్చిన నోటీసులో కమిషన్ పేర్కొంది.

## సంతబొమ్మాళిలో ఉద్రిక్తత

శ్రీకాకుళం: జిల్లాలో సంతబొమ్మాళి మండలంలోని హనుమంతునాయుడుపేటలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. నామినేషన్ వేయకుండా టీడీపీ మద్దతుదారు సిల్లా గౌతమిని ప్రత్యర్థులు అడ్డుకున్నారు. రెండుసార్లు నామినేషన్ పత్రాలు చించివేసి భౌతికదాడికి పాల్పడ్డారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేత సగ్గు రామిరెడ్డి వర్గీయులు అడ్డుకుంటున్నారని స్థానికులు చెబుతున్నారు. డీఐజీ రంగారావుకి విషయం తెలియడంతో.. గౌతమితో ఆయన మాట్లాడారు. దగ్గరుండి నామినేషన్ వేయించాలని ఎస్ఐకి ఆదేశాలు జారీ చేశారు.

## సత్తెనపల్లిలో పొలిటికల్ హీట్

గుంటూరు: జిల్లాలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. సత్తెనపల్లిలో టీడీపీ వర్సెస్ వైసీపీగా వార్ నడుస్తోంది. అభివృద్ధిని అధికారపార్టీ పట్టించుకోవడం లేదంటూ టీడీపీ మండిపడింది. వైసీపీ తీరుకు నిరసనగా షాదీఖానాను ఊడ్చి టీడీపీ నేత కోడెల శివరాం నిరసన వ్యక్తం చేశారు. శివరాం నిరసనపై వైసీపీ నాయకులు మండిపడ్డారు. కోడెల శివరాంపై ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వైసీపీ నేతలు పోస్టులు పెడుతున్నారు. ఇరుపార్టీల నేతల మద్య పరస్పర ఆరోపణలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా హట్ కామెంట్స్ చేసుకుంటున్నారు. టీడీపీ, వైసీపీ నేతల విమర్శలు చర్చనీయాంశమయ్యాయి.



# RAJADHANI CLASSFIED Ad.

Call 9440662699 rajadhanivartalu.com

### EDUCATION

అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి
08645-246878

యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి
0863-230101

ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి,949306571

ఏకలవ్య ఐ ఎ ఎస్ అకాడమీ, విజయవాడ
6300181832

విట్ యూనివర్సిటీ ఏపీ, ఐనవోలు
0863 2370444

SRM University AP, Neerukonda
0863-2429299

Kallam Engineering College, Guntur
0863-2119726

### VENDORS

YSR Bahujana Sankchema Sangham
6305479394

సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి
7981075683, 9652246869

Ravikant IT consulting
9908188454

Divya Wedding Cards Vijayawada
0866-2479651

Films-direction Firoz
9246400125

Video Shooting Hareesh
9666643567

NRI Insurence needs call Naveen at
6305479394

Galisa S Real Estate Amaravati
7288851163

Madhu Graphics Designer Hyderabad
6303728907

Ecommerce Consulting call Naveen
9008640610

### HOSPITALS

Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam
9032990138

డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్మందడం, గుంటూరు జిల్లా
8008685824

అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ
0866-2475087

Sastry Balm Ayur-Mangalagiri
7999959999

Nuface Clinic Dr.Mehboob Shaik
9849122788

A.Yesubabu Newcity Limb Ctr, Guntur
9951066705

### INSTITUTIONS

జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239,8143444459

ఎత్రాటనిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
0866-2466675

ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి
info@ivis.net
040-40038590

APSSDC Helpline Tadepalli
8004252422

ChaitanyaG.G. Bank Rayapudi Guntur Dt.
08645-244266

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

APNRT Helpline Tadepalli
0863-2340678

USA Smartdeals Gloves,masks
2489965595

శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి
9959308664

పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి
08645-234002

ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి
789998999

సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి
994860855

Digital Exponents Kishore Reddy.O
7793903754
digitalexponents.in

### CHARITABLE

Immanuel Church Inavolu
9866777439

రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి
0863-999999

Santiduta ministries Mangalagiri
9110521321

Gnanandam Inavolu Church
8790878542

SriSarada Peetham Visakhapatnam
0891-2763332

యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం 9848129054

Design-Efliers & Letters Call Ram
9182147451

For Ad. Call
9440662699

### పెళ్లి పందిరి

కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజస్, తోడు, సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్:9100669324

జానీ మ్యారేజ్ లింక్స్: అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు సంప్రదించండి
విజయవాడ,
985394613


## యువకవి గోలి మధు... 'గమనం' ఎటువైపు!

- ◆ మంగళగిరి వామపక్ష భావజాలప్రాంతంల
- ◆ ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం చేతివృత్తులకు నిలయం
- ◆ చేనేతకు అంతర్జాతీయ ఖ్యాతినార్జించిన కేంద్రం
- ◆ తెలికపాటి స్వర్ణాభరణాల తయారీలో తనకుతానే సాటి
- ◆ సాహిత్య, సాంస్కృతిక, కళా, క్రీడారంగాల్లో మేటి
- ◆ భిన్న మతాల మేలికలయికతో నిత్య చైతన్య ఝరిగా రాష్ట్రానికే తలమానికంగా ఎదుగుతున్న వైవిధ్య నగరి

**రాజధాని వార్తలు, మంగళగిరి:** 1970వ దశకంలో ఓ చక్కటి పల్లెటూరిని తలపించే మంగళగిరిలో సింహభాగం తెలవారగానే మగ్గాల సవ్వడి లయబద్ధంగా సాగేది. నాడు చేనేతే ప్రధాన వృత్తి. ప్రముఖ చేనేత వస్త్ర వ్యాపారులు పదుల సంఖ్యలో ఉండేవారు. వారిలో గోలి నాగముని గారు ఒకరు. నిజాయితీగా వ్యాపారం చేయడం ఆయన నైజం. ఆ కుటుంబంలోనే దుర్గాప్రసాద్, పార్వతీదేవి దంపతులకు 1972 జనవరి 30న ఓ శిశువు జన్మించింది. ఆ బిడ్డ పేరే గోలి మధు. పుట్టింది తెనాలి. అక్షరాభ్యాసం మాత్రం తిరుమల తిరుపతిలో. 8వ తరగతిలోనే కవితలు రాయాలనే ఆసక్తి... అలా అక్షరాలను అలవోకగా రాస్తూ... అర్థవంతమైన కవితలుగా మలుస్తూ ఎదిగాడు. సమాజాన్ని అతి దగ్గరగా చూస్తూ.. బీఏ పట్టభద్రుడై, డ్రాఫ్ట్ మెన్ సివిల్ లో ఉత్తీర్ణత సాధించి వృత్తిరీత్యా ముద్రణారంగంలో అడుగిడినా... గృహనిర్మాణ శాఖలో చిన్నపాటి ఉద్యోగంతో గూడు చూసుకున్న గోలి మధుకు ప్రవృత్తి సాహితీ సృజన. చిత్రలేఖనం, చదరంగం, క్యారమ్, క్రికెట్, ఫొటోగ్రఫీ, ప్రకృతి ఆరాధన అభిరుచులుగా పెట్టుకున్న గోలి మధుకు స్నేహమంటే ఎంతో ఇష్టం.

**తన తొలి రచన భారతీయధర్మ విశ్లేషణ**

ధార్మిక రచన అయినప్పటికీ మలి రచన 'నవశకం' కవితలహరితో ఈ తరం ప్రతినిధిగా సామాజిక రుగ్మతలపై కవితాస్త్రాలను ఎక్కుపెట్టాడు. అసమానతల నడుమ నలిగిపోతున్న జీవన విధానాలపై అక్షర సమరం చేశాడు. సామాజిక స్పృహ కలిగిన రచనలు చేయడమే తన లక్ష్యంగా ఎంచుకున్న మధు కలం మరింత రాటుదేలింది. తాజాగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా అన్నదాతల పోరాటానికి చలించిన యువ కవి మధు అక్షరాలతో రైతన్నలకు బాసటగా నిలిచాడు. ఓ వైపు వృత్తి జీవితంతో నలిగిపోతూ... మరోవైపు కర్షకుల వెతలపై రగిలిపోతూ...అక్షరాలే ఆయుధాలుగా మలుస్తూ అలుపెరగని పోరాటం చేశాడు.

**పదునెక్కిన నాగలి**
**కొనదేలిన కొడవలి**
**పార్లమెంటును**
**పట్టుకున్నాయి!**

అంటూ నాలుగు లైన్లలో అన్నదాతలపై తన అంతరంగాన్ని ఆవిష్కరించాడు మధు ఓ కవితలో. వ్యవసాయశాఖలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న సోదరి లక్ష్మీమాధవి విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీ తనపై ప్రభావం చూపడంతో రైతుల పక్షాన నిలిచేలా చేసిందంటున్న మధు... ఇష్టసఖి సౌమ్య, అమ్మ పార్వతీదేవి, కుమారులు పృథ్వీరాజ్, ప్రకాష్ రాజ్ ల సహకారం సంపూర్ణంగా లభించడంతో... అలా అక్షర సేద్యం చేస్తూ... నిద్రలేని రాత్రుళ్లెన్నో గడుపుతూ... లెక్కకు మిక్కిలి కవితలను సంధిస్తూ... రైతు దీక్షలపై నిత్యం స్పందిస్తూ.. రూపుదిద్దుకున్నదే 'రైతు సమరభేరి' కవితాసంపుటి.



తాజా కవితాసంపుటి 'గమనం' పుస్తకావిష్కరణ వేదిక... 'చేయ్యెత్తి జై కొట్టు తెలుగోడా! గతమెంతో ఘనకీర్తి గలవోడా! అంటూ తెలుగునాట ఉర్రూతలూగించిన చైతన్య గీతికను రచించిన కామ్రేడ్ వేములపల్లి శ్రీకృష్ణ భవన్ కావడం యాథృచ్ఛికమే అయినప్పటికీ... తన కవితా 'గమనం' పీడిత, తాడిత ప్రజలవైపేనంటాడు యువకవి గోలి మధు.

సందర్భం: యువకవి గోలి మధు రచించిన 'గమనం' కవితాసంపుటి పుస్తకావిష్కరణ సభ చైతన్య సాహితీవేదిక ఆధ్వర్యంలో 30-01-2021 శనివారం సాయంత్రం 5 గంటలకు మంగళగిరి పట్టణంలోని కామ్రేడ్ వేములపల్లి శ్రీకష్ణ భవన్ ( సీపీఐ నియోజకవర్గ కార్యాలయం)లో జరిగింది.

**స్నేహశీలి గోలి మధుకు అక్షరాభినందనలతో...**

**-అవ్వారు శ్రీనివాసరావు**
**కలం కార్మికుడు**


## కోహ్లి మనసు గెలిచాం...




**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్,** సిడ్నీ: టీమిండియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో మేం ఓడిపోయుండొచ్చు.. కానీ కెప్టెన్ విరాట్ కోహ్లి మనసు మాత్రం గెలుచుకున్నానంటూ ఆసీస్ విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ పేర్కొన్నాడు. వార్నర్ ఆ మాట ఎందుకన్నాడో తెలియాలంటే ఈ వార్త చదివాల్సిందే. లాక్‌డౌన్‌లో ఈ స్టార్ ఆటగాడు తన ఫ్యామిలీతో కలిసి ఇండియన్ సినిమా పాటలకు.. తెలుగు సినిమా డైలాగులతో పేరడీలు చేసి అభిమానులను అలరించిన సంగతి తెలిసిందే. టిక్‌టాక్‌లో వార్నర్ వీడియో పెట్టాడంటే అది ఇండియన్ సినిమాలపైనే చేశాడన్నంతగా పాపులారిటీ సంపాదించాడు.

తాజాగా డేవిడ్ వార్నర్ ముద్దుల కూతురు విరాట్ కోహ్లి జెర్సీని ధరించి ఫోటోకు ఫోజిచ్చింది. ఈ సందర్భంగా వార్నర్ కోహ్లికి థ్యాంక్స్ చెబుతూ .. మేం సిరీస్ ఓడిపోయామని మాకు తెలుసు.. కానీ ఒక్కసారి ఇక్కడ నవ్వుతున్న చిట్టితల్లిని చూస్తే ఆ బాధనంతా మరిచిపోతాం. విరాట్ నీ జెర్సీ నా కూతురుకి పంపినందుకు చాలా థ్యాంక్స్. నీ జెర్సీ ధరించి నా చిట్టితల్లి మురిసిపోతుంది. అంటూ క్యాప్షన్ జతచేశాడు. కాగా ఆసీస్ పర్యటనలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని టీమిండియా 2-1 తేడాతో వరుసగా రెండోసారి గెలచుకొని చరిత్ర సృష్టించింది. చివరి టెస్టు జరిగిన గబ్బా మైదానంలో ఆసీస్ విధించిన 324 పరుగుల భారీ లక్ష్యాన్ని చేధించి ఆసీస్ 32 ఏళ్ల జైత్రయాత్రకు చెక్ పెట్టింది. కాగా ఆసీస్ పర్యటన ముగించుకొని స్వదేశానికి చేరుకున్న టీమిండియా ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో తొలి టెస్టు ఆడనుంది. మరోవైపు ఆస్ట్రేలియా సిరీస్ ఆడేందుకు న్యూజిలాండ్‌లో పర్యటించనుంది.

## అమెజాన్ : కిషోర్? బియానీ కీలక వ్యాఖ్యలు



- ◆ ఫ్యూచర్ గ్రూపు, రిలయన్స్ రీటైల్ డీల్, అమెజాన్ అభ్యంతరాలు
- ◆ అమెజాన్ ప్రయాస అలెగ్జాండర్ దండయాత్రలాంటిది : కిషోర్? బియానీ

ముంబై: కిషోర్ బియానీ నేతృత?ంలోని ఫ్యూచర్ గ్రూపు 3.4 బిలియన్ డాలర్ల రిలయన్స్ రీటైల్ డీల్ ఒప్పందానికి వ్యతిరేకంగా అమెజాన్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. మరోవైపు ఈ ఒప్పందం అమలును అడ్డుకునేందుకు అమెజాన్ ప్రయత్నాలను ఎద్దేవా చేస్తూ ఫ్యూచర్ గ్రూపు సీఈఓ కిషోర్ బియానీ సంచలన వ్యాఖ?్యలు చేశారు. ఈ భూమిని ఆక్రమించాలన్న అలెగ్జాండర్ ది గ్రేట్ క్రూరమైన కోరికలాంటిదే అమెజాన్ ప్రయస కూడా అని అభివర్ణించారు. ప్రపంచంలో చాలా భాగాన్ని జయించిన గ్రీకు వీరుడు ఇండియాలో తోక ముడిచాడనేది చరిత్ర చెబుతోందని వ్యంగ?్యంగా వ్యాఖ్యానించారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్(ఆర్ఐఎల్)కు రిటైల్ ఆస్తుల విక్రయం నిబంధనలకు విరుద్ధమని వాదిస్తున్న అమెరికా ఆన్‌లైన్ రిటైల్ దిగ్గజం అమెజాన్, ఫ్యూచర్ గ్రూప్ సీఈఓ కిషోర్ బియానీసహా వ్యవస్థాపకులందరినీ అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బియానీ తాజా వ్యాఖ?్యలు చేశారు. అంతేకాదు భారతీయ కస్టమర్లపై ఆధిపత్యం కోసం అమెజాన్ చేస్తున్న కార్పొరేట్ యుద్ధంగా ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఉద్యోగులకు ఒక అంతర?గత లేఖ రాశారు. రిలయన్స్ రీటైల్ ఒప్పందానికి సంబంధించి అన్ని నిబంధనలను పాటించామని, రెగ్యులేటరీ ఇటీవలి ఆమోదమే ఇందుకు నిదర్శనమన్నారు. 1,700 దుకాణాలు, వేలాది మంది ఉద్యోగుల మనుగడకు ఈ ఒప్పందం కీలకమని తెలిపారు. అయితే దీనిపై వ్యాఖ్యానించడానికి అమెజాన్ నిరాకరించింది.

Reachout to One Lakh users by placing Ad. in Rajadhani Vartalu
Call us: 94406 62699

# టెన్త్ పరీక్షలపై విద్యాశాఖ కీలక నిర్ణయం

- **జూన్ 17 నుంచి పరీక్షలు...!**
- **7 పేపర్లకు పరిమితం**
- **సైన్స్‌లో రెండు పేపర్లు**
- **100 మార్కులకు పరీక్ష**
- **వేసవి సెలవులు లేవు**

**రాజధాని వార్తలు డెస్క్:** రాష్ట్రంలో 2020-21 విద్యా సంవత్సరంలో టెన్త్ పబ్లిక్ పరీక్షలను 7 పేపర్లకు పరిమితం చేయనున్నారు. కోవిడ్ కారణంగా విద్యా సంవత్సరం ఆలస్యం కావడం, స్కూళ్లలో ప్రత్యక్ష తరగతుల నిర్వహణ 5 నెలలు ఆలస్యంగా నవంబర్ 2 నుంచి ఆరంభమైన నేపథ్యంలో విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. పబ్లిక్ పరీక్షలను జూన్ 17వ తేదీ నుంచి నిర్వహించే అవకాశం ఉంది. టెన్త్ పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బుధవారం సచివాలయంలో పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

### ♦ సైన్స్‌లో రెండు పేపర్లు

కరోనా కారణంగా గత ఏడాదిలో విద్యాశాఖ పరీక్ష పేపర్లను 11 నుంచి 6 కు కుదించింది. ఆ మేరకు పరీక్షల నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించినా కరోనా తీవ్రత కారణంగా రద్దు చేసి విద్యార్థులందరినీ ఆల్‌పాస్‌గా ప్రకటించింది. ఈ విద్యా సంవత్సరంలో కూడా తరగతులు ఆలస్యం కావడంతో సిలబస్ కుదించి బోధన చేయిస్తున్నారు. దీంతో పాటు బోధనాభ్యసన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరగనందున గత ఏడాది మాదిరిగానే ఈ సారి పేపర్ల సంఖ్యను 7కు కుదించారు. గత ఏడాది భాషా పేపర్లతో పాటు సబ్జెక్టు పేపర్లను కలిపి 6కు కుదించారు. ఈసారి భాషా పేపర్లు, సైన్స్ మినహా ఇతర సబ్జెక్టు పేపర్లను ఒక్కొక్కటి చొప్పున 5 ఉంటాయి. సైన్స్‌లో మాత్రం భౌతిక శాస్త్రం, వృక్ష శాస్త్రాలకు సంబంధించి వేర్వేరు పేపర్లుగా ఉంటాయి. మొత్తం 7 పేపర్లలో విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

### నేరుగా 100 మార్కులకే పరీక్ష

నిరంతర సమగ్ర విద్యా మూల్యాంకనం (సీసీఈ) ప్రకారం టెన్త్‌లో గతంలో ఆయా పేపర్లలో 80 మార్కులకు పరీక్షలు నిర్వహించే వారు. 20 మార్కులను అంతర్గత పరీక్షల మార్కుల నుంచి కలిపేవారు. అంతర్గత మార్కుల విషయంలో ప్రైవేట్ పాఠశాలల్లో అక్రమాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం రెండేళ్ల క్రితం వాటిని రద్దు చేసి టెన్త్‌లో అన్ని పేపర్లను 100 మార్కులకు నిర్వహిస్తోంది. ఈ విద్యాసంవత్సరంలో కూడా అదే విధానంలో ఒక్కో పేపర్‌ను 100 మార్కులకు నిర్వహించనున్నారు. జూలై మొదటి వారంలో ఫలితాలు విడుదల చేయాలని భావిస్తున్నారు.

### వేసవి సెలవులు లేవు

విద్యా సంవత్సరం, తరగతులు ఆలస్యంగా ఆరంభించడం వల్ల టెన్త్ విద్యార్థులకు సిలబస్ బోధన పూర్తి చేయడానికి పని దినాలు సర్దుబాటు కావాల్సి ఉంది. ఈ దృష్ట్యా టెన్త్ విద్యార్థులకు వేసవి సెలవులు లేకుండా తరగతులను కొనసాగించనున్నారు. సిలబస్ పూర్తి, విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధులను చేయడానికి 160 పనిదినాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. రెండో శనివారాలు, ఆదివారాలు మినహా తక్కిన అన్ని రోజులను పని దినాలుగా చేయనున్నారు.


# కళాకారిణి సుమతికి సన్మానం



**రాజధాని వార్తలు,విజయవాడ,మధురానగర్:** 28వ డివిజన్‌కు చెందిన మృదంగం కళాకారిణి నిడుమోలు (దండమూడి) సుమతికి పద్మశ్రీ రావడం తమ ప్రాంతానికి గర్వకారణమని వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ పూనూరు లిఖిత అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత సుమతిని బుధవారం మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కమ్మిలి రత్నకుమార్, లక్కంరాజు సునీత, టీవీకేఎస్ శాస్త్రిలతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు.

డాకర్ లిఖిత మాట్లాడుతూ సుమతికి పద్మశ్రీ అవార్డు రావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మృదంగం ద్వారా ఒక ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారం అందుకోవడం అభినందని మహిళ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడంతోపాటు యమన్నారు.

# టెంపుల్ హిల్ ఎకో పార్క్ చుట్టూ ...వాకింగ్





**రాజధాని వార్తలు, మంగళగిరి:** ఎమ్మెల్యే ఆర్కే గారు టెంపుల్ హిల్ ఎకో పార్క్ వాకింగ్ ట్రాక్ చుట్టూ దాదాపు 6 కిలోమీటర్ల వాకింగ్ మంగళగిరి మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వాలేంటీర్లు, మంగళగిరి పట్టణ ప్రజలతో కలిసి వాకింగ్ చేశారు.

ముందుగా పార్వేట మార్గం వద్ద ఉన్న ఆంజనేయ స్వామి, గారుడాళ్వార్ స్వామి వార్లకు పూజ చేసి ఎమ్మెల్యే ఆర్కే జండా ఊపి వాకింగ్ ను ప్రాంభించారు.

ఆరోగ్యం కోసం, ఆనందం కోసం ఆహ్లాదంగా అందరం కలిసి నడుద్దాం అనే నినాదంతో పట్టణ ప్రజలందరూ మంగళగిరి మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వాలేంటీర్లు, మంగళగిరి పట్టణ ప్రజలు, నియోజకవర్గ నాయకులు అందరూ కలిసి వాకింగ్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే గారు మాట్లాడుతూ మంగళగిరి మున్సిపల్ సిబ్బంది గాని, పట్టణ ప్రజలు గాని ప్రస్తుత జీవనంలో చాలా పని ఒత్తిల్లో ఉండటం చూస్తున్నాము... ఈ కొండ చుట్టూ వాకింగ్ చేయటం వల్ల ఒక ప్రక్క అధ్యాత్మికంగా, మరొక ప్రక్క మానసికంగా ఆరోగ్యం కోసం ఈ వాకింగ్ చాలా అవసరం అని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే గారు అందరితో కలిసి టిఫిన్ చేశారు.

Reachout to 1 Lakh readers
via Rajadhani Vartalu
Call us: 94406 62699

- సరికొత్త సృజనలకు ప్రాణం పోస్తున్న ఎస్ఆర్ఎం
- వర్సిటీలో రీసెర్చ్ డే-విద్యార్థులు, స్కాలర్లకు గోల్డుమెడల్స్

# అంతర్జాతీయ స్థాయి బోధన, పరిశోధనలే లక్ష్యం



ఎస్ఆర్ఎం వైస్ చాన్సలర్ వీఎస్ రావు

**రాజధాని వార్తలు, అమరావతి :** శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిన ఏ దేశమైనా అన్ని రంగాల్లోనూ పురోగతి సాధిస్తుంది. ఇందుకు మన దేశమే చక్కటి నిదర్శనం. ప్రపంచ దేశాలను గడగడలాడిస్తోన్న కరోనా వైరస్ ను సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యాక్సిన్లను తయారు చేయడమే కాకుండా ప్రపంచ దేశాలకు వాటిని సరఫరా చేయగల ఉత్పాదక సామర్థ్యాన్ని భారత్ సొంతం చేసుకుంది. వైద్యరంగానికి సంబంధించిన శాస్త్ర పరిశోధనల్లో భారతీయ శాస్త్రవేత్తల కృషి, పట్టుదల, శ్రమ దీనికి బాటలు వేశాయి. కరోనా వైరస్ పరిణామక్రమం, దాని ప్రభావంపై సమగ్రమైన పరిశోధనలు నిర్వహించిన శాస్త్రవేత్తలు అనతి కాలంలోనే వ్యాక్సిన్ ను తయారు చేయగలిగారు. మన దేశంలో పరిశోధనలకు లభిస్తోన్న ప్రోత్సాహం కూడా ఇందుకు కారణంగా కనిపిస్తోంది.

గడచిన పదేళ్లలో పరిశోధనల పరంగా భారత్ సాధించిన విశేషమైన ప్రగతి వెనుక ఐఐటీ, ఐఐఎస్ సీ, డీఆర్డీవో, ఐసెర్ వంటి పరిశోధనా సంస్థల కృషి ఎంతో ఉంది. ఇదే లక్ష్యాన్ని ఎంచుకున్న 'ఎస్ఆర్ఎం యూనివర్సిటీ' ఏడాదికో సారి 'రీసెర్చ్ డే'లను నిర్వహిస్తోంది. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లను పరిశోధనల పరంగా ప్రోత్సహిస్తోంది. వీరికి అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తూ సరికొత్త ఆవిష్కరణలకు ప్రాణం పోస్తుంది.

### పరిశోధనలకు పెద్ద పీట...

గుంటూరు జిల్లా నీరుకొండ పరిధిలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని 2017లో ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో బోధన, పరిశోధనలే లక్ష్యంగా యూనివర్సిటీ నడుస్తోంది. కట్టంకులత్తూర్ (చెన్నై) కేంద్రంగా నడుస్తోన్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ విద్యార్థులు 2011లో తొలిసారి పది కిలోల బరువున్న శాటిలైట్ ను స్వయం సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసి అంతరిక్షంలోనికి పంపారు. తొలిసారి శాటిలైట్ ను అంతరిక్షంలోనికి పంపిన మొదటి ప్రయివేటు యూనివర్సిటీ ఇదే. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు సరైన అవగాహన కలిగిస్తే పరిశోధనా రంగంలో అవధులు లేని ప్రయాణం సాగిస్తారన్నది యూనివర్సిటీ మేనేజ్ మెంట్ నమ్మకం. ఇదే లక్ష్యంతో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కూడా పనిచేస్తోంది. అంతర్జాతీయంగా పేరున్న యూనివర్సిటీల్లో పీ హెచ్ డీ చేసిన వారిని ప్రొఫెసర్లుగా నియమించుకుని మూడేళ్లుగా విద్యాబోధన సాగిస్తోంది. దీంతో పాటు నానో బయోటెక్నాలజీ, గ్యాస్ క్రొమటోగ్రఫీ, లిథియం అయాన్ బ్యాటరీ టెస్టింగ్, థర్మల్ ఎనలైజర్, ఫోటోకెమికల్ రియాక్టర్, థర్మల్ అవాపరేషన్ స్పట్టరింగ్ లేబొరేటరీలను నెలకొల్పింది.



ఎస్ఆర్ఎంలో ఏర్పాటు చేసిన
ఎస్ఆర్ డీ ల్యాబ్


ఏటా సుమారు 50 మందికి పైగా పీహెచ్ డీ విద్యార్థులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. సెంటర్ ఫర్ లిథియం అయాన్ బ్యాటరీస్ డివైజెసను ఇక్కడ ప్రారంభించారు. వీటితో పాటు జిల్ జనక్ రైల్, త్రీడీ గోల్డు ప్రింటింగ్ వంటి ప్రాజెక్టులు ఇక్కడ అభివృద్ధిలో ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే సహకారంతో హైడ్రోజన్ పవర్ లోకో తయారీ జరుగుతుంది. దీనికి అవసరమైన టెక్నాలజీని ఎస్ఆర్ఎం సమకూరుస్తుంది.

### సమర్థవంతమైన ఫ్యాకల్టీలు...

యూనివర్సిటీలో పనిచేసే ప్రొఫెసర్లు మొత్తం పేరున్న యూనివర్సిటీల్లో పీహెచ్ డీ చేసిన వారే. డాక్టర్ ఇమ్రాన్ పాంచా, డాక్టర్ తపన్ హెూతా, డాక్టర్ రిటీబన్, డాక్టర్ తౌసిఫ్ ఖాన్, డాక్టర్ సుదర్శన్ లకు ఇటీవలనే కేంద్ర మంత్రిత్వ శాఖలోని రూ.1.40 కోట్ల విలువైన డీఎస్టీ, బీబీటీ ప్రాజెక్టులు కూడా లభించాయి. అంతేకాకుండా ఆరుగురు ప్రొఫెసర్లు జాతీయ స్థాయిలో నేచర్ ఇండెక్స్ ర్యాంకులను దక్కించుకున్నారు. దీంతో నేచర్ ఇండెక్స్ ర్యాంకింగ్ లో (ప్రయివేటు యూనిరర్సిటీ విభాగం) ఎస్ఆర్ఎం మొదటి స్థానానికి చేరుకుంది. 2020 సంవత్సరంలో యూనివర్సిటీకి చెందిన 11 పేటెంట్స్ ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 241 పరిశోధనా పత్రాలు వివిధ జర్నల్స్ లో ప్రచురితం అయ్యాయి.

# క్యాంపస్ కనెక్ట్



### రెండో రీసెర్చ్ డే...(29-01-2021)

విద్యార్థుల్లో పరిశోధనలపై ఆసక్తిని పెంచడమే కాకుండా వారిలో నూతన సృజనలకు ప్రాణం పోసేందుకు యూనివర్సిటీ యాజమాన్యం ఏటా జనవరి 30న రీసెర్చ్ డేను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నేడు రెండవ రీసెర్చ్ డేను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరిగాయి. తిరువంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. సోమనాథ్ ముఖ్య అతిథిగా దృశ్యమాధ్యమ పద్ధతిలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని 30 మంది రీసెర్చ్ స్కాలర్లకు గోల్డు మెడల్స్ ను ప్రధానం చేయనున్నారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకుని 2020-21 సంవత్సరంలో ఎక్కువ పరిశోధనా పత్రాలను అందించించిన ప్రొఫెసర్ రంజిత్ తపాకు పబ్లికేషన్స్ ఎక్సెన్స్ అవార్డును అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వీఎస్ రావు, ప్రో వైస్ చాన్సలర్ ఆచార్య డి నారాయణరావులు నిర్వహిస్తున్నారు.



ప్రొ.వైస్ ఛాన్సలర్ ఆచార్య నారాయణరావు

Reachout to One Lakh users by
placing Ad. in Rajadhani Vartalu
Call us: 94406 62699

# వి.ఐ.టి లో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ సంబరాలు



### ♦ వి.ఐ.టి.-ఏ.పి విశ్వవిద్యాలయంలో ఘనంగా 72వ గణతంత్ర దినోత్సవ సంబరాలు

**రాజధాని వార్తలు, అమరావతి:** వి.ఐ.టి-ఏ.పి విశ్వవిద్యాలయంలో 72వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథి వైస్ ఛాన్సలర్, ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డా. ఏ. విష్ణువర్ధన్ రెడ్డి హాజరై పతాకావిష్కరణ చేసారు.

ముఖ్యఅతిథి డా. ఏ. విష్ణువర్ధన్ రెడ్డి 2 ఏ.పి.యస్.ఆర్.టి.సి. డ్రైవర్స్‌కి, 6 ఫైర్ మెన్‌కు, 3 పోలీసులకు మొత్తం 11 మందిని సత్కరించి జ్ఞాపికలను, రూ.25,000/- నగదు పారితోషికం అందించారు. 2019-2020 విద్యా సంవత్సరానికి 46 విద్యార్థులకు అకాడెమిక్ ఎక్సలెన్స్ అవార్డులను అందచేసారు. మరియు సాంస్కృతిక పోటీలలో విజేతలైన 17 అధ్యాపకులకు అవార్డు లను అందచేసారు

ముఖ్య అతిథి డా.ఏ.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వి.ఐ.టి.-ఏ.పి యూనివర్సిటీ సామాజిక భాద్యతద్వార గత నాలుగు సంవత్సరాలుగా సమాజానికి ఎంతో కృషిచేసి, చివరికి ప్రజల ప్రాణాలను కాపాడటానికి తమ ప్రాణాలను సైతం కోల్పోయిన ఎంతో మంది ప్రఖ్యాతి చెందని వీరుల (UNSUNG HEROS) సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవ సందర్భంగా సత్కరించటం ఎంతో అభినందనియమని కొనియాడారు. వ్యవసాయానికి సాంకేతికత తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చునని, వ్యవసాయరంగంలో ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని తెలియచేసారు. ఆధునిక పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు దేశ ప్రగతికి దోహదపడతాయని తెలియచేసారు.

వైస్-ఛాన్సలర్ డా. ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో సామజిక భాద్యత ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.

### సన్మాన గ్రహీతల వివరాలు
### ఆర్.టి.సి. డ్రైవర్

**1. లేట్ డి. హనుమంత రావు** , ప్రకాశం జిల్లా లోని పొదిలి డిపో డ్రైవర్ గా పనిచేస్తూ పొదిలి విజయవాడ సర్వీస్ లో ఒంగోలు బైపాస్ వద్ద తీవ్రమైన గుండేనొప్పి వచినప్పటికి 9 మంది ప్రయాణికులు వున్నా బస్సు ని సురక్షితంగా నిలిపి అసువులు బాసారు. విధి నిర్వహణలో ప్రయాణికుల పట్ల అకుంటిత సేవ తత్పరత, నిబద్ధతను చాటుకున్నారు.

**2. లేట్ బి. కృష్ణారావు** , కృష్ణ జిల్లా లోని తిరువూరు డిపో డ్రైవర్ గా పనిచేస్తూ తిరువూరు విజయవాడ సర్వీస్ లో మైలవరం కుంతముక్కాల క్రాస్ రోడ్ వద్ద తీవ్రమైన గుండేనొప్పి వచినప్పటికి 13 మంది ప్రయాణికులు వున్నా బస్సు ని సురక్షితంగా నిలిపి అసువులు బాసారు. విధి నిర్వహణలో ప్రయాణికుల పట్ల అకుంటిత సేవ తత్పరత, నిబద్ధతను చాటుకున్నారు.

**పోలీస్ :**

**3. యన్. ఈశ్వరయ్య** , ప్రకాశం జిల్లా బి.వి. పేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ (పి.సి.-3601)గా పనిచేస్తూ, పెంచికలపాడు గ్రామంలో పీతురు వాగులో చిక్కుకున్న 60 ఏళ్ళ వృద్దుడను కాపాడి తన నిబద్ధతను చాటుకున్నారు.

**4. కె. రామ్మోహన్** , చిత్తూర్ జిల్లా కె.వి. పల్లె పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ (%వా× -- 25/జు%)గా పనిచేస్తూ, చిత్తూర్ జిల్లా గర్నిమిట్ట జలాశయం వరదలో చిక్కుకున్న 3 కాపాడి తన నిబద్ధతను చాటుకున్నారు.



**5. వి. శ్రీనివాసులు,** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ స్టేషన్ లో రిజర్వు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ (RI-Admin)గా పనిచేస్తూ, నివర్ తూఫాన్ సమయంలో బుగ్గవంక కాలువ సమీప 20 ప్రాంతాలలో చిక్కుకున్న ప్రజలను, మూగా జీవాలను కాపాడటం కోసం 38 బృందాలను సమన్వయ పరిచి తన నిబద్ధతను చాటుకున్నారు.

**ఫైర్ మెన్ :**

**6. యం.శ్రీనివాసరెడ్డి** , కృష్ణా జిల్లా, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్

**7. ఏ.శేఖర్** , కృష్ణా జిల్లా, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్

**8. కె.నరేష్** , కృష్ణా జిల్లా, ఆటోనగర్ ఫైర్ స్టేషన్ లో ఫైర్ ఆఫీసర్

**9. ఎస్.కె. ఘని** ,కృష్ణా జిల్లా, విజయవాడ ఫైర్ స్టేషన్ లో లీడింగ్ ఫైర్ మాన్

**10. పి.కమలాకర్** , కృష్ణా జిల్లా, అజిత్ సింగ్ నగర్ ఫైర్ స్టేషన్ లో డ్రైవర్ ఆపరేటర్

**11. బి. సంజయ్ వర్మ** , కృష్ణా జిల్లా ఆటోనగర్ ఫైర్ స్టేషన్ లో ఫైర్ మాన్ గా పనిచేస్తూన్న 6 గురు ది.10.05.2020 విజయవాడ కేదారేశ్వర పేట రాఘవేంద్ర ఫర్నిచర్, భగత్ ట్రేడర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరియు ది.11.06.2020. విజయవాడ బెంజ్ సర్కిల్ దగ్గర రిలయన్స్ మార్ట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో కోట్ల విలువైన ఆస్తిని కాపాడి, ది.09.08.2020 విజయవాడ ఏలూరు రోడ్ లోని స్వర్ణ పాలస్ కోవిడ్ కేర్ సెంటరులో జరిగిన అగ్ని ప్రమాదం నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 18 రోగులను రక్షించి వారి నిబద్ధతను చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శేఖర్ విశ్వనాథన్, ఉప కులపతి డాఎం ఎస్.వి. కోట రెడ్డి , రిజిస్ట్రార్ సి.యల్.వి.శివకుమార్ , స్టూడెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనుపమ నంబూరు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

Reachout to One Lakh users by
placing Ad. in Rajadhani Vartalu
Call us: 94406 62699

# ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం



♦ మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి.

భారతదేశంలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే శక్తులను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైనదని ఈనెల 26వ తేదీన గుంటూరు నగరంలోని లక్ష్మీపురం లో జరిగిన 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో మద్య విమోచన ప్రచార కమిటీ రాష్ట్ర చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు.

ప్రపంచ భూభాగంలో 2.4% మాత్రమే భూభాగం కలిగి 18% జనాభాతో నిరక్షరాస్యత, నిరుద్యోగం,పేదరికం లాంటి సమస్యలతో ప్రపంచంలోనే అగ్రభాగాన ఉండటం దురదృష్టకరమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత, అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు.

# రైతు సంఘం నాయకుల రిలే దీక్షలు



- **బాపూజీ సత్యాగ్రహ రీతిలో తాడేపల్లి లో రైతు సంఘం నాయకుల రిలే దీక్షలు**
- **కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రైతు చట్టాలను రద్దు చేయాలి-గుంటూరు తూర్పు జిల్లా రైతు సంఘం కార్యదర్శి జొన్న శివశంకర్**
- **కేంద్ర ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ప్రైవేటు సంస్థలు ప్రోత్సహిస్తుందని వెంటనే ఆపివేయాలని డిమాండ్**

**తాడేపల్లి:** ఢిల్లీ లో రైతుసంఘం నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలి.ఢిల్లీ లో నిరసన కార్యక్రమాలో చనిపోయిన రైతు కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలి. ఎర్రకోట పై హిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ చేసిన దాడిని రైతులపై రైతు సంఘాల పై మోపటం ఘోరం. గాంధీజీ 73వ వర్ధంతి సందర్భంగా గాంధీజీ బాట లో తాడేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద సత్యాగ్రహ రీతిలో రైతులకు న్యాయం జరగాలం రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో రిలే దీక్ష

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com